చదవండి.. చదివించండి..
శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు.. నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
• SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది •

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 178 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం 18 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

## అవినీతి, స్కామ్‌లపై కేంద్రానికి బాబా రాందేవ్ హెచ్చరిక



- అక్రమాలు, కుంభకోణాలను అరికట్టడానికి కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్న బాబా రాందేవ్
- చర్యలు తీసుకో-కపోతే తాను ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిక

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశంలో పెరుగుతున్న అవినీతి, ఆర్థిక నేరాలు, వివిధ రంగాల్లో వెలుగుచూస్తున్న స్కామ్‌లపై ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో జరుగుతున్న అక్రమాలు, కుంభకోణాలను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే, తాను మళ్లీ నల్లధనం, అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. దేశంలో పారదర్శకత పెంచడం, సామాన్యుల సొమ్మును దోచుకునే వారిపై చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. వ్యవస్థలో లోపాలను సరిదిద్దాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున గళం విప్పడానికి తాను ఏమాత్రం వెనుకాడబోనని తేల్చి చెప్పారు. పతంజలి సంస్థ ఉత్పత్తులకు సంబంధించి ఇటీవల న్యాయస్థానాల్లో ఎదురైన వివాదాలు, వ్యాపార ప్రకటనలపై వచ్చిన విమర్శల నేపథ్యంలో, బాబా రామ్‌దేవ్ నేరుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



# కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు వైద్యం

- ప్రతి ఆరు నెలలకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన.
- సనత్‌నగర్‌లో రూపుదిద్దుకున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఘనంగా ప్రారంభం
- కొత్త ఆసుపత్రుల నిర్మాణంతో రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 10 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి.

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (#DrMCRTIMS)ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే ఏడాదిన్నర కాలంలో ఉస్మానియా, అల్వాల్ టిమ్స్, ఎల్‌బీనగర్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ .....

»2

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం - అమిత్ షా



- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

2

## 8 లక్షల డ్రైవర్లు.. 41 లక్షల కస్టమర్లు..
### - 'భారత్ ట్యాక్సీ' సంచలనం!




- భారత్ ట్యాక్సీలో 8 లక్షల మంది డ్రైవర్లు
- కస్టమర్ల సంఖ్య 41 లక్షలకు
- 2029 నాటికి దేశవ్యాప్త విస్తరణ లక్ష్యం
- జీరో కమిషన్ విధానంలో డ్రైవర్లకు ప్రయోజనం
- త్వరలో మరో ఏడు నగరాల్లో సేవలు

2

## తెలంగాణలో 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల..
### - 92 లక్షల మందికి నోటీసులు!

- తెలంగాణలో సర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.
- ముసాయిదాలో 2.64 కోట్ల మంది పేర్లు
- 92 లక్షల మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు వెల్లడి
- నోటీసులకు సెప్టెంబర్ 16 వరకు గడువు
- ఏఎస్‌డీడీ జాబితాలో 73 లక్షల మంది

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. సర్‌కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా జాబితా రూపొందించినట్లు చెప్పారు. మొత్తం ఓటర్లలో 78.03 శాతం మంది పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయని సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరోవైపు 73 లక్షల మంది ఓటర్లు ఏఎస్‌డీడీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్) జాబితాలో ఉన్నట్లు చెప్పారు. అన్‌మ్యాప్డ్ జాబితాలో ఉన్న 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్నవారు తమ వివరాలపై వివరణ ఇచ్చేందుకు



సెప్టెంబర్ 16 వరకు గడువు ఉంటుందని తెలిపారు. ఈ నోటీసులను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) పోస్టు ద్వారా పంపించనున్నట్లు చెప్పారు. తమ పేరు జాబితాలో లేకపోయినా అర్హత ఉన్నవారు ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

## మోదీ, షాతో భేటీలపై క్లారిటీ..
### - శరద్ పవార్ కీలక ప్రకటన



- ఎన్డీయేలో చేరబోమని శరద్ పవార్ స్పష్టీకరణ
- ప్రతిపక్షంలోనే కొనసా-గనున్నట్లు వెల్లడి
- అజిత్ పవార్ వర్గంతో విలీన ప్రచారానికి తెర
- పార్టీ బలోపేతంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ

2

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది : హరీశ్ రావు

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను నీరుగార్చే కుట్ర
### - రేవంత్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను యథాతథంగా కొనసాగించాలన్న ప్రవీణ్ కుమార్
- కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపాటు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ

2



## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..
### - ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



2

## బీజేపీ కొత్త టీమ్‌లో ఏపీకి 3 కీలక పదవులు.. తెలంగాణకు నో ప్లేస్!



- బీజేపీ కొత్త జాతీయ టీమ్‌ను ప్రకటించిన నితిన్ నబిన్
- ఏపీ నుంచి ముగ్గురికి కీలక పదవులు
- పురందేశ్వరి, రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్ష పదవులు
- విష్ణువర్ధన్ రెడ్డికి జాయింట్ కో-ఆర్డినేటర్ బాధ్యత
- స్మృతి ఇరానీకి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి

2

# కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు వైద్యం



**మొదటిపేజీ తరువాయి..** ఆసుపత్రుల నిర్మాణాలను ప్రతి ఆరు నెలలకు ఒకటి చొప్పున పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, వీటి ద్వారా పేదలకు 10 వేల పడకలు సమకూరుతాయని ప్రకటించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిమ్స్ తరహాలో ఒక్కో ఆసుపత్రికి డైరెక్టర్‌ను నియమించి, రోగులతో పాటు వచ్చే అటెండెంట్లకు డార్మెటరీలు, ఉచిత భోజన వసతులు కల్పిస్తామని, సూపర్ పీజీ, నర్సింగ్ కాలేజీలను మంజూరు చేస్తామని వెల్లడించారు. వైద్యం, విద్యను ఖర్చుగా కాకుండా భవిష్యత్ పెట్టుబడిగా భావిస్తున్నామని, ఇప్పటికే వైద్య రంగంలో 16 వేల మంది సిబ్బందిని నియమించడంతో పాటు 32 నెలల్లో ఆరోగ్యశ్రీ, సీఎం సహాయనిధి ద్వారా రూ. 5,226 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గోషామహల్‌లో రూ. 2,700 కోట్లతో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెబుతూ, అదనపు సమయం పనిచేసే ప్రభుత్వ వైద్యులకు ఇన్సెంటివ్‌లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సూచించారు. నాణ్యమైన విద్య, నైపుణ్యాలు అందిస్తే ప్రజలు సంక్షేమ పథకాలపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో సొంత కాళ్లపై నిలబడతారని స్పష్టం చేస్తూ, ఈ నూతన ఆసుపత్రి సాకారానికి కృషి చేసిన మంత్రులు, అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు.

# 8 లక్షల డ్రైవర్లు.. 41 లక్షల కస్టమర్లు..

## - 'భారత్ ట్యాక్సీ' సంచలనం!

**మొదటిపేజీ తరువాయి..** దేశంలో క్యాబ్ సేవల రంగంలో కొత్త వేదిక వేగంగా విస్తరిస్తోంది. సహకార సంస్థల ఆధారంగా పనిచేస్తున్న 'భారత్ ట్యాక్సీ'కి భారీ స్పందన లభిస్తోంది. జులై 25 నాటికి ఈ ప్లాట్‌ఫామ్‌లో దాదాపు 8 లక్షల మంది డ్రైవర్లు చేరారు. కస్టమర్ల సంఖ్య 41 లక్షలకు చేరింది. 2029 నాటికి దేశవ్యాప్తంగా సేవలు అందించడమే లక్ష్యంగా భారత్ ట్యాక్సీ ముందుకు సాగుతోంది. మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్-2002 కింద భారత్ ట్యాక్సీ ఏర్పాటైంది. నాబార్డ్, ఇఫ్కో, అమూల్, నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహా ఎనిమిది జాతీయ సహకార సంస్థలు దీన్ని ఏర్పాటు చేశాయి. ప్రస్తుతం ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్, ముంబయి, లఖ్‌నవూ, చండీగఢ్, జైపూర్, కాన్పూర్, పుణేలో సేవలు అందిస్తోంది. త్వరలో మరిన్ని నగరాలకు భారత్ ట్యాక్సీ విస్తరించనుంది. రాంచీ, పాట్నా, గువాహటి, భోపాల్, కోల్‌కతా, ఇండోర్, నాగ్‌పూర్‌లో సేవలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశలవారీగా దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత జీరో కమిషన్ విధానం. డ్రైవర్లను 'సారథులు'గా పిలుస్తున్నారు. ప్రయాణికుల నుంచి వచ్చిన చార్జీలో ప్లాట్‌ఫామ్‌కు కమిషన్ చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో డ్రైవర్లు తమ ఆదాయాన్ని పూర్తిగా పొందే అవకాశం ఉంటుంది. సారథులు సహకార సంస్థలో వాటాలు కొనుగోలు చేసి సభ్య యజమానులుగా మారొచ్చు. సంస్థ నిర్వహణలోనూ వారికి ప్రాతినిధ్యం ఉంటుంది.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను నీరుగార్చే కుట్ర

### - రేవంత్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో పేదల సంక్షేమానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకాలను యథాతథంగా కొనసాగించాలని, అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ ధర్నాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ పథకాలపై కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసి కూడా, కావాలనే ప్రభుత్వం తరపున సరైన వాదనలు వినిపించకుండా కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పటికీ, ఈ సంక్షేమ పథకాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతుండటం విచారకరమన్నారు. అలాగే నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇచ్చారని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొంత ఉద్రిక్తత నెలకొంది. జాయింట్ కలెక్టర్ మెమోరాండం స్వీకరించేందుకు రాగా బీఆర్ఎస్ నాయకులు ఇచ్చేందుకు నిరాకరించారు. చివరకు గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ను కలవడానికి పోలీసులు అనుమతించడంతో, నాయకులు కలెక్టర్‌ను నేరుగా కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం : అమిత్ షా

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో ఆహార, ఔషధాల నాపాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# మోదీ, షాతో భేటీలపై క్లారిటీ.. శరద్ పవార్ కీలక ప్రకటన

**మొదటిపేజీ తరువాయి..** మహారాష్ట్ర రాజకీయాల్లో కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ తెరదించారు. తమ పార్టీ ఎన్డీయేలో చేరబోదని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలోనే కొనసాగుతామని పార్టీ నేతలకు తేల్చి చెప్పారు. ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. వారాంతంలో జరిగిన రెండు రోజుల పార్టీ సమావేశంలో శరద్ పవార్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరతారన్న ప్రచారాన్ని పట్టించుకోవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు. మహారాష్ట్రతో పాటు జాతీయ స్థాయిలోనూ సమర్థమైన ప్రతిపక్షంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అజిత్ పవార్ వర్గంతో మళ్లీ కలుస్తారన్న ప్రచారానికి కూడా తాజా నిర్ణయంతో తెరపడినట్లయింది. దీంతో మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ కూటమికి ఊరట లభించింది. శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), కాంగ్రెస్‌తో కలిసి ప్రతిపక్ష పోరాటాన్ని కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. ఇటీవల శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. సుప్రియా సూలే, బజరంగ్ సోనావణే నేతృత్వంలో ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. శరద్ పవార్ కూడా ప్రభుత్వ పెద్దలను కలవడంతో పార్టీ ఎన్డీయే వైపు వెళుతుందన్న ప్రచారం ఊపందుకుంది. అయితే నియోజకవర్గాల అభివృద్ధి, రైతుల సమస్యలు, ప్రజా ప్రయోజనాల కోసమే ఇలాంటి భేటీలు జరుగుతున్నాయని ఎన్సీపీ (ఎస్పీ) స్పష్టం చేసింది. వీటికి పార్టీ రాజకీయ వైఖరితో సంబంధం లేదని తెలిపింది. పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు శశికాంత్ షిండే కూడా తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు, వర్క్‌షాప్‌లు, సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఖాళీగా ఉన్న పార్టీ పదవులను భర్తీ చేసి క్షేత్రస్థాయిలో సంస్థను బలోపేతం చేయాలని జిల్లా నేతలకు ఆదేశాలు ఇచ్చారు. విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర, ఉత్తర మహారాష్ట్ర, మరాఠ్వాడాలో ఇప్పటికే పార్టీ సమీక్ష సమావేశాలు పూర్తయ్యాయి. తదుపరి కొంకణ్‌లో సమీక్ష నిర్వహించనున్నారు. రానున్న స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు.

# బీజేపీ కొత్త టీమ్‌లో ఏపీకి 3 కీలక పదవులు..

## - తెలంగాణకు నో ప్లేస్..!

**మొదటిపేజీ తరువాయి..** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కొత్త జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి కీలక బాధ్యతలు దక్కాయి. డి. పురందేశ్వరి, రామ్ మాధవ్‌కు జాతీయ ఉపాధ్యక్ష పదవులు వరించాయి. విష్ణువర్ధన్ రెడ్డికి జాయింట్ కో-ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా జాతీయ టీమ్‌లో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొత్త కార్యవర్గంలో కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, ఒడిశాకు చెందిన బైజయంత్ పాండా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రేఖా వర్మ, తారిఖ్ మన్సూర్ జాతీయ ఉపాధ్యక్షులుగా కొనసాగనున్నారు. ఉత్తరాఖండ్ మాజీ సీఎం తీరత్ సింగ్ రావత్, పంజాబ్‌కు చెందిన మన్‌ప్రీత్ సింగ్ బాదల్ సహా పలువురికి ఇదే బాధ్యతలు అప్పగించారు. 13 మంది జాతీయ ఉపాధ్యక్షుల్లో మహిళలకు గణనీయమైన ప్రాతినిధ్యం కల్పించారు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆమెకు లభించిన తొలి కీలక సంస్థాగత బాధ్యత ఇదే. వినోద్ తావ్డే, సునీల్ బన్సల్, బిప్లవ్ కుమార్ దేవ్ సహా పలువురు ప్రధాన కార్యదర్శులుగా కొనసాగనున్నారు. వసుంధర రాజే, స్మృతి ఇరానీ మళ్లీ కీలక సంస్థాగత పదవుల్లోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఎల్ సంతోష్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత)గా కొనసాగనున్నారు. శివప్రకాశ్, సౌదాన్ సింగ్ సంయుక్త ప్రధాన కార్యదర్శులు (సంస్థాగత)గా బాధ్యతలు చేపట్టనున్నారు. పీయూష్ గోయల్‌కు జాతీయ కోశాధికారి పదవి ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాల సమన్వయకర్తగా సంబిత్ పాత్రను నియమించారు. పార్టీ మీడియా వ్యవహారాలను అనిల్ బలూనీ చూసుకోనున్నారు. తెలంగాణకు మాత్రం ఈసారి జాతీయ కార్యవర్గంలో ప్రాతినిధ్యం దక్కలేదు. గతంలో డీకే అరుణ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా లక్ష్మణ్ బాధ్యతలు నిర్వహించారు. కొత్త టీమ్‌లో ఇద్దరికీ చోటు దక్కలేదు. తెలంగాణలో పార్టీని మరింత విస్తరించడమే తదుపరి లక్ష్యమని బీజేపీ చెబుతున్న సమయంలో.. జాతీయ స్థాయి పదవుల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం లేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

# 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..

## - ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో వినతికి తక్షణ స్పందన

- రెండు కుంటల ప్రభుత్వ భూమి కేటాయింపుపై తహసీల్దార్ కు ఆదేశం
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ప్రెస్ క్లబ్ కృతజ్ఞతలు



**ఏన్కూర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ఏన్కూరు ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వ భూమి కేటాయించే దిశగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సానుకూలంగా స్పందించారు. సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల అవసరాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం రెండు కుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్‌కు సూచించారు. ప్రజావాణి వేదికగా వచ్చిన వినతిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం ఏర్పాటైతే మండలంలోని పాత్రికేయులకు సమావేశాలు, మీడియా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఏన్కూరు ప్రెస్ క్లబ్ చిరకాల ఆకాంక్ష అయిన సొంత భవన నిర్మాణానికి భూమి కేటాయింపు విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ప్రెస్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ భూమి గుర్తింపు, కేటాయింపు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధీరావత్ సందీప్ కుమార్ నాయక్, కార్యదర్శి బానోత్ గోపికృష్ణ, సభ్యులు ఎలగోటి అశోక్ రెడ్డి, ఎమ్మెస్ గోపాలరావు, ఇస్లావత్ నరసింహారావు, రమేష్, చంద్రశేఖర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల రామడుగులో ఘనంగా నాగులపంచమి



**నిజామాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో నాగులపంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం నుండే మహిళలు అధిక సంఖ్యలో గ్రామంలోని పుట్టల వద్దకు చేరుకున్నారు.వేడుకల్లో భాగంగా, మహిళలు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారు పుట్టలకు అభిషేకం చేసి, పాలు, గుడ్లు సమర్పించారు. 'నాగులమ్మ తల్లి'ని భక్తిశ్రద్ధలతో కొలిచారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని, పాము కాటు నుండి రక్షణ లభించాలని కోరుకున్నారు.పూజా కార్యక్రమాలతో పాటు, గ్రామంలోని శివాలయాలు మరియు ఇతర దేవాలయాలు కూడా భక్తులతో కిటకిటలాడాయి. మొత్తంమీద, నాగులపంచమి వేడుకలు తాళ్ల రామడుగులో ఆధ్యాత్మిక వాతావరణంలో, సంబరంగా ముగిశాయి.

# ధర్పల్లి ప్రజా బస్టాండ్‌లో ప్రజా మరుగుదొడ్ల ప్రారంభోత్సవం



**నిజామాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రజా బస్టాండ్ ప్రాంగణంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా మరుగుదొడ్లను (Public Toilets) సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఈ సౌకర్యాన్ని ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడమే ధర్పల్లి లక్ష్యమని తెలిపారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ మరుగుదొడ్ల సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజా ఆస్తులను పరిశుభ్రంగా కాపాడుకోవాలని కోరారు.అయితే ఈ మరుగు దొడ్ల వాడకానికి, నీళ్లు, మరియు క్లినింగ్ చేసి పరిశుభ్రంగా ఉంచాటానికి మెంటానేన్స్ కొరకు. మూత్రశాలలు వినియోగించు వారు 2 రెండు రూపాయలు మరుగుదొడ్లు వినియోగించు వారు 10.పది రూపాయలు చెల్లించి పరి శుభ్రత కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, వార్డు సభ్యులు మంచికంటి ప్రశాంత్, మజిత్, విజయ-చక్రపాణి, పిండి మమతా-రాజకుమార్, ములుగు లలిత-నవీన్ మరియు గ్రామ పంచాయతీ నాయకులు, పాలకవర్గ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ ఎంపీడీఓ కార్యాలయంలో 'ప్రజావాణి' ప్రారంభం

## - మొదటిరోజే 9 వినతులు స్వీకరణ





**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అధికారులు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అధికారులు వెల్లడించారు.ఇకపై మండల ప్రజలు చిన్న చిన్న సమస్యలు, అర్జీల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే పరిస్కారం పొందే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ప్రారంభ రోజైన సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అధికారులు మొత్తం 9 దరఖాస్తులను స్వీకరించారు.రెవెన్యూ శాఖ: 06హౌసింగ్ శాఖ: 02పంచాయతీ రాజ్ శాఖ: 01ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. బాధితుల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపి, త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపి మెరుగైన పాలన అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండల ప్రజలందరూ ప్రతి సోమవారం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు. తాసిల్దార్ రవీంద్రావు. ఏవో నరసయ్య. ఐకేపీ ఏపీఎం సువర్ణ. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# షాబాద్ ప్రజావాణిలో విద్యుత్ సమస్యపై వినతి



**షాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గోల్డ్ ఫేస్ కాలనీ వాసులు విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ స్థానిక అధికారులకు వినతిపత్రం అందజేశారు.కాలనీలో ప్రస్తుతం సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా మాత్రమే ఉండటంతో తరచూ లో-వోల్టేజ్, పవర్ ఫ్లక్చుయేషన్స్ సమస్యలు ఎదురవుతున్నాయని, దీంతో ఇళ్లలోని టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.కాలనీ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ లైన్ ఉండటంతో వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా ఏర్పడుతున్నాయని,కాలనీ అభివృద్ధి దృష్ట్యా 3-ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి, ట్రాన్ఫ ార్మర్ మంజూరు చేయాలని సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కమ్మరి శ్రీనివాస్,గంధం గౌరీశ్వర్,బందయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పర్వతనేని లొంకరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వరద పాశం పూజ

- సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు
- దట్టమైన అడవిలో భక్తుల కోలాహలం



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సిరికొండ గ్రామ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పర్వతనేని లొంకరామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వరద పాశం పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు మరియు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ప్రధాన ఘట్టమైన 'వరద పాశం' పూజను సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు.దట్టమైన అడవిలో ఉన్న ఈ ఆలయ పరిసర ప్రాంతాలు భక్తుల రాకతో ఆధ్యాత్మిక కోలాహలంతో నిండిపోయాయి. 'ఓం నమశ్శివాయ' నామస్మరణతో అరణ్యం మారుమోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు తగిన ఏర్పాట్లు చేశారు. మంచినీటి సదుపాయం, ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.గ్రామ అభివృద్ధి కమిటీ సేవా తత్పరత:సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ కోశాధికారి గణేష్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఈ వరద పాశం కార్యక్రమాన్ని గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నాము. ఈసారి కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషకరం. శ్రీ లొంక కరామలింగేశ్వర స్వామి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థులకు, భక్తులకు మరియు స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము," అని అన్నారు.ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు. చిట్యాల రాజన్న. గ్యమా దాసూ, నర్సింగ్ రావు తాళ్ళ శ్రీనివాస్, ప్రవీణ్ గ్రామానికి చెందిన ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల భరోసా విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గొద్దు

- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై తక్షణమే స్పష్టత ఇవ్వాలి
- చైతన్య కిరణ్ మల్కాపురం



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెరదించాలని బీఆర్ఎస్ నాయకులు, యువ చైతన్యం ట్రస్ట్ చైర్మన్ చైతన్య కిరణ్ మల్కాపురం డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కేవలం నగదు సాయం కాదని, అది ఆ కుటుంబానికి భరోసా, ఆత్మవిశ్వాసం, అండగా నిలుస్తుందని అన్నారు.అర్హత కలిగిన లబ్ధిదారులు ఇప్పటికే దరఖాస్తు చేసుకుని సహాయం కోసం ఎదురుచూస్తుంటే, వారి దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉందన్నారు.హైకోర్టులో ఈ పథకాలకు సంబంధించి జరిగిన పరిణామాలపై ప్రజలకు పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని చైతన్య కిరణ్ కోరారు. ప్రభుత్వం తన వాదనను సమర్థవంతంగా వినిపించిందా, కౌంటర్ దాఖలులో ఏమైనా ఆలస్యం జరిగిందా అనే అంశాలపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.గతంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు అందించిన భరోసాపై ప్రజల్లో చర్చ జరుగుతోందని, ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని అన్నారు.పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడాలని, ప్రభుత్వం మారినా పాలకులు మారినా పేదింటి ఆడబిడ్డకు అందాల్సిన భరోసా మాత్రం ఆగకూడదని చైతన్య కిరణ్ మల్కాపురం పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకుని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ధర్పల్లిలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నాగుల పంచమి పండుగను మహిళలు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు.శుక్రవారం తెల్లవారుజాము నుంచే స్థానిక పుట్టల వద్దకు మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని నాగదేవతలకు ప్రత్యేక పూజలు సమర్పించారు. నాగ దేవత విగ్రహాలకు, పుట్టలకు పాలు సమర్పించి పసుపు, కుంకుమ, పువ్వులు, పండ్లతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ.. నాగదేవత ఆశీస్సులతో గ్రామంలోని కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వ్యాధులు నశించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఆలయాలు, పుట్టల ప్రాంగణాలు భక్తుల నామస్మరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# మాతృభూమి స్మార్ట్ క్లాస్‌రూమ్స్, బృందావనం గోశాల ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** భద్రాచలం కూనవరం రోడ్డులోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన మాతృభూమి స్మార్ట్ క్లాస్ రూమ్స్, బృందావనం గోశాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎన్‌ఆర్ఐలు, పట్టణ ప్రముఖుల సహకారంతో శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని, అందుబాటులోకి వచ్చిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని - సిపిఎం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోరాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు. 2014లో మోడీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 12 ఏండ్లు గడుతున్నప్పటికీ ఉద్యోగాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారు. కేంద్ర మంతృత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.ఐటి రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా 62 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. 20వేల కానిస్టేబుల్ పోస్టులకు ఖాళీలు ఉంటే 7వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ శాఖలో సుమారు 9వేల మంది పదవి విరమణ పొందుతున్నారు. తెలంగాణలో 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 11వేల కోట్ల స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి. ఈనెల 20న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నిర్వహించే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ల జంగయ్య, బుగ్గరాములు, అంజయ్య, రావుల జంగయ్య, కిషన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు విజయమ్మ, ఇందిరా,స్వప్న, ఆనంద్, శంకర్, నర్సింహా, చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య, గజ్జల మహేష్, లింగం, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, తరంగ్, శ్రీకాంత్, మణి, బన్నీ, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డులో చెత్త కుప్పలు.. పట్టించుకునే నాథుడే లేడు



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పట్టణ నడిబొడ్డున ఉన్న 31వ వార్డులో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అస్సాం బేకరీ వెనుకవైపు వీధి గల్లీలో ఎక్కడ చూసినా చెత్త, గడ్డి పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే నాయకులు, మున్సిపల్ సిబ్బంది కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇది ఎక్కడో మారుమూల పల్లెలో ఉన్న ప్రాంతం కాదని, పట్టణానికి నడిబొడ్డున ఉన్న అస్సాం బేకరీ వెనుక వీధిలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం మున్సిపల్ పాలన తీరుకు అద్దం పడుతోందని స్థానికులు అంటున్నారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్నామని చెప్పుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సైతం పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల్లో మార్పులు కనిపిస్తున్న సమయంలో వికారాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మాత్రం కనీస పారిశుద్ధ్య చర్యలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది పనుల కోసం గుంతలు తీసిన అనంతరం వాటిని సక్రమంగా పూడ్చకుండా వదిలేస్తున్న ఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. సమస్యలను మున్సిపల్ సిబ్బందీ, సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. వెంటనే 31వ వార్డులోని అస్సాం బేకరీ వెనుక వీధిని పరిశీలించి పేరుకుపోయిన చెత్త, గడ్డిని తొలగించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వాటర్ వర్క్స్ పనుల అనంతరం మిగిలిన గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# వాజ్‌పేయినగర్ రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ మళ్లింపు

## - నేరెడ్‌మెట్ నుంచి వినాయక్‌నగర్ వైపు వాహనాలకు అనుమతి లేదు

**నేరెడ్ మెట్ , ఆగస్టు 17, నేటి శుభోదయ :** వాజ్‌పేయినగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు అమలు చేయనున్నట్లు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ సీఐ బి. నర్సయ్య తెలిపారు. నిర్మాణ పనుల కారణంగా పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించినట్లు చెప్పారు.నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు నుంచి వినాయక్‌నగర్ జంక్షన్, సఫీల్‌గూడ వైపు వెళ్లే సాధారణ వాహనాలను అనుమతించబోమన్నారు. వాహనదారులు నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు నుంచి సైనిక్‌పురి, కెనరా బ్యాంక్ జంక్షన్, ఓల్డ్ సఫీల్‌గూడ, వినాయక్‌నగర్ మీదుగా ఆనంద్‌బాగ్‌కు చేరుకోవచ్చని సూచించా రు. మరో మార్గంగా వాయుపురి, కాకతీయనగర్, నేరెడ్‌మెట్ పాత పోలీస్‌స్టేషన్ సర్కిల్, వినాయక్‌నగర్ మీదుగా వెళ్లవచ్చని తెలి పారు. అదేవిధంగా సఫీల్‌గూడ, వినాయక్‌నగర్ జంక్షన్ నుంచి నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు వైపు వెళ్లే వాహనాలను ఓల్డ్ సఫీల్‌గూడ, డి-మార్ట్ వైపు మళ్లిస్తామని సీఐ తెలిపారు. అక్కడి నుంచి కెనరా బ్యాంక్ జంక్షన్, సైనిక్‌పురి మీదుగా నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డుకు చేరుకోవచ్చన్నారు. ప్రత్యామ్నాయంగా నేరెడ్‌మెట్ పాత పోలీస్‌స్టేషన్ సర్కిల్, కాకతీయనగర్, వాయుపురి మీదుగా నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డుకు వెళ్లవచ్చని వివరించారు.నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి ప్రయాణించాలని బి. నర్సయ్య కోరారు. వాహనదారుల భద్రత, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఈ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు

## - 35 ఫిర్యాదులు స్వీకరణ.. అధికారులకు మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ ఆదేశాలు

**మల్కాజ్‌గిరి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అందజేసే ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ ఆదేశించారు. సోమవారం మల్కాజ్‌గిరి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో సమీక్షించి, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో మల్కాజ్‌గిరి జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన 35 ప్రజా ఫిర్యాదులు అందాయి. వీటిలో కీసర సర్కిల్ నుంచి అత్యధికంగా 16 ఫిర్యాదులు వచ్చాయి. మౌలాలి సర్కిల్ నుంచి 10, మల్కాజ్‌గిరి సర్కిల్ నుంచి 7, బోయిన్‌పల్లి సర్కిల్ నుంచి ఒకటి, అల్వాల్ సర్కిల్ నుంచి ఒక ఫిర్యాదు నమోదయ్యాయి.

**సర్కిల్ వారీగా ఫిర్యాదులు**

★ మల్కాజ్‌గిరి సర్కిల్ – 07
★ మౌలాలి సర్కిల్ – 10
★ బోయిన్‌పల్లి సర్కిల్ – 01
★ అల్వాల్ సర్కిల్ – 01
★ కీసర సర్కిల్ – 16
★ మొత్తం – 35

ప్రజావాణికి హాజరైన అధికారులు ఫిర్యాదుల వివరాలను పరిశీలించి, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య స్వరూపాన్ని బట్టి పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఫిర్యాదుదారులకు వీలైనంత త్వరగా ఉపశమనం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకీయా సుల్తానా, సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి.బి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఈ. లోవక్య, జి. కవిత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు అజయ్, డి. శాంతి ప్రియ, వెటర్నరీ అధికారి డా. టి. సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు చలో ట్యాంక్‌బండ్

## - వినాయక్‌నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

**నేరెడ్ మెట్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనున్న నేపథ్యంలో వినాయక్‌నగర్ గౌడ సంఘం సభ్యులు పెద్దఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం వినాయక్‌నగర్‌లో 'చలో ట్యాంక్‌బండ్' గోడపత్రికను ఆవిష్కరించారు.పాపన్న గౌడ్ చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో గోడపత్రికను ఆవిష్కరించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరగడం గౌడ సమాజంతోపాటు బహుజన వర్గాలకు గర్వకారణమని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడిగా చరిత్రలో నిలిచారని వారు గుర్తుచేశారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గౌడ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాష గౌడ్, నందం గౌడ్, పోచయ్య గౌడ్, నరసింహ గౌడ్, బాలేష్ గౌడ్, కృష్ణమూర్తి గౌడ్, విష్ణుమూర్తి గౌడ్, కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, శశి గౌడ్, జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల సాగుతో మహిళలకు అదనపు ఆదాయం

## - వంటింటి తోటలతో పోషకాహారం.. తక్కువ పెట్టుబడితో అధిక ప్రయోజనాలు

**మేడ్చెల్ మల్కాజ్గిరి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** మహిళా సంఘాల సభ్యులు, మహిళా రైతులు వంటింటి తోటల పెంపకంతో పాటు కూరగాయల సాగుపై అవగాహన పెంచుకుని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్‌రెడ్డి సూచించారు. శామీర్‌పేట మహిళా శక్తి భవన్‌లో సోమవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు వంటింటి తోటలు, కూరగాయల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగించుకుని వివిధ రకాల కూరగాయలను సాగు చేసుకోవచ్చన్నారు. వంటింటి తోటల ద్వారా కుటుంబ అవసరాలకు సరిపడే తాజా, నాణ్యమైన కూరగాయలను అందుబాటులో ఉంచుకోవడంతోపాటు, అదనంగా పండించిన ఉత్పత్తులను విక్రయించడం ద్వారా మహిళలు కొంతమేర ఆదాయం పొందవచ్చని తెలిపారు. సేంద్రియ పద్ధతులు, సహజ ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.మహిళా రైతులు కూరగాయల సాగులో పాటించాల్సిన మెలకువలు, విత్తనాల ఎంపిక, నాటే విధానం, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, చీడ పీడల నివారణ వంటి అంశాలను శిక్షణలో వివరించారు. తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి సాధించే పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సూచించారు.కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట్‌రామ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేశ్, ఉద్యాన అధికారి వెంకట్‌రమణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అజయలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, ఏపీఎం నాగశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్‌కుమార్, అర్చన, మెప్మా సిబ్బంది ఉమేశ్, మహిళా సంఘాల సభ్యులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్దవెల్లిలో ఘనంగా రెండు ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం

## - అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందిస్తాం: సర్పంచ్ భాస్కర్ గౌడ్

**కేశంపేట, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం ఘనంగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు కొత్త సుజాత, కాలే సంతోష నూతన గృహాల్లోకి కుటుంబ సభ్యులతో కలిసి ప్రవేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు లభించడం వారి జీవితాల్లో కొత్త భరోసాను, ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం నూతన గృహాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులను సర్పంచ్, గ్రామ పెద్దలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో అడుగుపెట్టిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సఫూర అమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రిజ్వాన బేగం, మోహిజ్, నాయకులు దిద్దెల జంగయ్య, ముత్యాలు, కమ్మరి రవి, వీరస్వామి, కొత్త శ్రీశైలం, బోడ మల్లేష్, బద్క లింగయ్య, బండ పర్వతాలు, బండ లింగయ్య, బొడ అంజి, కారోబార్ శివతో పాటు గ్రామస్తులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన : డిప్యూటీ కమీషనర్

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే ఉద్దేశ్యంతో "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించబడింది. డిప్యూటీ కమిషనర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

కొత్త మున్సిపల్ కార్యాలయం,
నార్త్ జోన్ – బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం,
సౌత్ జోన్ – పాత మున్సిపల్ కార్యాలయం,
వెస్ట్ జోన్ – జమలాపురం కేశవరావు పార్క్,
ఈస్ట్ జోన్ – మమతా రోడ్.

ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను స్వయంగా పరిశీలించి, సంబంధిత విభాగాధిపతులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఏసీపీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ ,రెవెన్యూ ఆఫీసర్ సుధాకర్, వెంకటలక్ష్మి,ఆర్ ఐ లు, టిఎంసి సుజాత, మున్సిపల్ సిబ్బంది తోపాటు ఎం. నాగమణి, ఐసిడిఎస్, (డబ్లూసిడి అండ్ సిడబ్లూ) సూపర్‌వైజర్, డి. సుహేదా, బిసి జిహెచ్ –హెచ్ డబ్లూఓ, బి. గీతా బైలీడి ,ఏఎంసి –ఖమ్మం, సి.హెచ్. సంధ్యారాణి, మెడికల్ డిపార్ట్‌మెంట్ సిహెచ్ఓ , రామన్నగూడెం, నెల్లూరి విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ఎ. శిరీష, హెచ్ఏ (సి), మెడికల్ డిపార్ట్‌మెంట్, యుపిహెచ్ సి –వెంకటేశ్వరి పేట, పి. చంద్రకళ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, అసిస్టెంట్ తహసీల్దార్, ఖమ్మం (ఎల్ ), ఎం. కోమలి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎస్ సిడిడి , ఎం. బాలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, టిడబ్లూ డిపార్ట్‌మెంట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- పెండింగ్ దరఖాస్తులు, నిధుల విడుదలపై సమాధానం చెప్పాలి
- బి ఆర్ఎస్ బీసీ జనరల్ సెక్రెటరీ VR నరసింహ



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పేద కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని బీఆర్ఎస్ వికారాబాద్ బీసీ జనరల్ సెక్రటరీ VR నరసింహ డిమాండ్ చేశారు. పథకాల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందడంలో జరుగుతున్న జాప్యంపైr ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను వెల్లడించడంతో పాటు, నిధుల విడుదలకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన పథకాలు సకాలంలో అమలు కాకపోవడం వల్ల పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అని, ప్రజల హక్కులు, పేద కుటుంబాల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని VR నరసింహ స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

## - డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ధారూర్ మండలంలో నిర్వహించిన ధర్నాలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిన ఈ సంక్షేమ పథకాలకు ప్రస్తుతం న్యాయపరమైన అడ్డంకులు ఎందుకు ఏర్పడుతున్నాయని ప్రశ్నించారు.హైకోర్టులో పిటిషన్ వేయించి పథకాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించిన డాక్టర్ మెతుకు ఆనంద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమ పథకాల విషయంలో బలమైన న్యాయ పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత కేసుల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి న్యాయవాదులను నియమించుకుంటున్న ప్రభుత్వం, పేదల ప్రయోజనాలకు సంబంధించిన పథకాల కోసం ఎందుకు అదే స్థాయిలో న్యాయపోరాటం చేయడం లేదని నిలదీశారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసే ప్రయత్నాలు జరిగితే పేదల తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే కౌంటర్ దాఖలు చేసి కోర్టులో బలమైన వాదనలు వినిపించి పథకాలను కొనసాగించాలని, అది సాధ్యం కాకపోతే బీఆర్ఎస్ లీగల్ టీంకు అవకాశం ఇవ్వాలని కోరారు. పథకాలు కొనసాగించే వరకు న్యాయపరంగా పోరాటం చేస్తామని డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు.

# సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం

## - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు."ఆడబిడ్డ భారం కాదు, భరోసా" అనే భావనకు గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూపం ఇచ్చిందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పువ్వాడ హెచ్చరించారు.కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# జీడిగడ్డలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పట్టణంలోని వార్డ్ నంబర్ 10 జీడిగడ్డలో పేదల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, TJMU గౌరవ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కావడంతో లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్న అర్ధ సుధాకర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, బాలరాజు, శ్రీను, సాయి, రాము, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న చింతకుంటపల్లి రోడ్డుకు మరమ్మతులు



**కేశంపేట, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామం వర్షాకాలంలో దెబ్బతిన్న వేములనర్వ నుంచి కొండారెడ్డిపల్లి జెడ్పీ రోడ్డుకు మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. రహదారి గుంతలమయంగా మారడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ రోడ్డుకు మట్టి పోసి గుంతలను పూడ్చే పనులను చేపట్టారు.గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా రహదారిని తాత్కాలికంగా సరిచేసేందుకు ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాల కారణంగా రోడ్డుపై మట్టి కొట్టుకు పోవడంతో పాటు పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడ్డాయని, దీంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం మట్టి పోసి రహదారిని చదును చేయడంతో రాకపోకలకు కొంత ఉపశమనం లభించనుంది.అయితే రోడ్డుకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రహదారి అభివృద్ధి జరిగితే చింతకుంటపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా రాకపోకలు సులభతరం కానున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంధ్య శ్రీకాంత్, వార్డు సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, శంకర్, మాజీ సభ్యుడు సంజీవ్, నాయకులు పారేష్ యాదవ్, కుమార్, మల్లేష్ యాదవ్, యువకులు రాజు, రాజేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బపల్లిలో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**- సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి - నరేష్ రావు**



**మంథని రూరల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం దుబ్బపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిలో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటు చేయాలని దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి – నరేష్ రావు పేర్కొన్నారు. చిన్నతరహా పరిశ్రమల వల్ల గ్రామం లోని యువతకు, ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె సోమవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజవాణిలో నోడల్ అధికారి గా వ్యవహరించిన ఎంపీడీఓ కే శ్రీజ రెడ్డి కు వినతి పత్రం సమర్పించారు. అదేవిదంగా గ్రామంలో 50 ఏండ్లుగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న వారికీ పట్టాలు ఇవ్వాలని అధికారులను కోరారు.

# ఆద్య రెడ్డి చీరల వేడుకలో పాల్గొన్న డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ రమాదేవి దంపతులు..

**మియాపూర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఉదయ్ కుమార్ రెడ్డి మారుపాటి – కృష్ణప్రియ మాదిరెడ్డి దంపతుల కుమార్తె ఆద్య రెడ్డి మారుపాటి చీరల వేడుక మాదినాగుడలోని జి.ఎస్.ఎం మాల్, మధుర బాంక్వెట్ హాల్ నందు అత్యంత వేడుకగా జరిగింది.ఈ శుభకార్యానికి మన గౌరవనీయులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, ఆద్య రెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని),



మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పాల్గొన్నారు.

# కోనేరు వసంత లక్ష్మి సతీశ్ బాబు ల పుత్రిక వివాహ వేడుకకు హాజరైన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

**శేరిలింగంపల్లి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కోనేరు వసంత లక్ష్మి కోనేరు సతీశ్ బాబు దంపతుల ఆహ్వానం మేరకు వారి ఏకైక పుత్రిక దివ్యశ్రీ వివాహ వేడుకకు హాజరైన తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం. గంగాధర్ . రవి గౌడ్,రావిళ్ల శ్రీనివాస్, ఎస్. గిరి, ఈశ్వర్ తదితరులు పాల్గొని వధూ వరులను అక్షింతలు చల్లి ఆశీర్వదించడం జరిగింది. వారి అతీద్యం స్వీకరించడం జరిగింది. చిరకాలం సంతోషంగా ఉండాలని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది.



# బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్ అద్వర్యంలో ఉమ్మడి మియాపూర్ డివిజన్లో బి .ఆర్.ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి, ఆగస్టు 17, నేటి శుభోదయ :**
సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పేద ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , కె సి ఆర్ కిట్ కార్యక్రమాలను ప్రస్తుత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిన కారణంగా కూకట్పల్లి ఎమ్మెల్యే , శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ మాధవరం కృష్ణారావు పిలుపుమేరకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సమక్షంలో ఉమ్మడి మియాపూర్ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మరియు కార్యకర్తలు అందరూ కూడా పెద్ద ఎత్తున పాలొని నిరసన తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, శివరాజ్, గోపరాజు శ్రీనివాస్ రావు, సంతోషరెడ్డి, హరీఫ్, గోపాల్, వంశీ, రవి,



మెడిపిలస్ శ్రీను, యాదిగిరి, అక్షిత, స్వరూప, జానకి, రూప, అలుసా బేగం, ఫారిన్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి 'జస్విక శ్రీ' అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య





**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది.ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు.ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారికి మున్సిపల్ కమిషనర్ పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్విక శ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్యకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శామీర్‌పేటలో నాగదేవతకు ప్రత్యేక పూజలు



**శామీర్‌పేట, ఆగస్టు 17, నేటి శుభోదయ :** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో నాగదేవతకు పాలు, పండ్లు, ప్రసాదాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాగదేవతకు పాలు సమర్పించి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి

# ఆగస్టు 19న దిశ సమావేశం నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఆగస్టు 19న బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 19న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహణ : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** నేడు (ఆగస్టు 18న) ఉదయం 9.00 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం నిర్వహించి, వారి విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశభక్తి వెల్లువేత్తిన కవి సమ్మేళనం

## - వికాస వేదిక సాహిత్య సంస్థ




**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** యేనబై సంవత్సరాల స్వేచ్ఛ స్వాతంత్ర్య భారతవని లో మనం ఈరోజు సుఖ సంతోశాల వెనుక ఎందరో త్యాగధనులు ఆస్తులు అంతరాలు ప్రాణాలు పోయి వారి గుండెదీపం ఆరితే మనకు వెలుగులు నిండాయి. అని వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సభ అధ్యక్షతన కూసుమంచి మండల కేంద్రం యం ఎల్ ఏ క్యాంపు కార్యాలయం లో జరిగిన కవి సమ్మేళనం లో ముఖ్య అతిధి గా ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పలాలు అందరికి అందేలా పేదరికం రూపు మాపడం కోసం కృషిజరగాలి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి సుభిక్షము గా సామరస్యం తో దేశం ముందుకు సాగడానికి మీ లాంటి కవులు రచయితల కళాకారుల సహకారం ఎంతో అవసరం ఉందని ఇప్పటి వరకు సాగిన అనేక ఉద్యమాలలో పోరాతాలలో సాహిత్యం కృషి గొప్పదని కొనియాడారు. ముదిగొండ పశువై ద్యాధికారి అశోక్, బుక్కా సత్యనారాయణ, తిరు నగరి శ్రీనివాసరావు, యడవల్లి శైలజ, కృష్ణారావు శంకర్ రెడ్డి, వి. నరసింహ చారి మాట్లాడగా మన భూమి ట్రస్ట్, వికాస వేదిక సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరుగగా వికాస వేదిక బాధ్యులు మందుల వీరభద్రం, కందుల సుధాకర్ మనభూమి ఉబ్బేపల్లి అశోక్ లు సమనవ్యం చేశారు. వివిధ రంగాల ప్రముఖులు రాజకీయ నాయకులు హాజరు కాగా రెంటాల చిన్న హుస్సేన్, శోభనాద్రి, చింతమళ్ళ సునీత, అమర్నాద్, సలాం,నల్ల కృష్ణ,చుంచు వెంకట్, వీరబాబు, సుశీరామ్, రేళ్ళ శ్రీనివాస్,గుమ్మడి పుల్లయ్య తదితరులు తమ కవితలు పాటలతో కవిసమ్మేళనం అలరింప జేశారు.

# రేజింతల్ గ్రామ ప్రజలకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలి

## - నేడు సదాశివపేట ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజావాణిలో వినతిపత్రం

**సంగారెడ్డి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో ప్రజలందరికీ స్మశాన వాటిక స్థలం కేటాయించాలని మండల రెవెన్యూ అధికారులు తక్షణమే అసైన్మెంట్ ప్రభుత్వ భూమిని సర్వే చేసి తక్షణమే స్మశాన వాటిక పొజిషన్ స్థలం చూపించాలని, సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈరోజు గ్రామ ప్రజలతో కలిసి సదాశివపేట ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రేజింతల్ గ్రామం ఏర్పడి అనేక సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఈ గ్రామంలో స్మశాన వాటిక స్థలం లేకపోవడం అన్యాయమని అన్నారు. అనేకమంది పాలకులు మారిన ఈ గ్రామ ప్రజల యొక్క స్మశాన వాటిక స్థలం పరిష్కారం కాలేదు అన్నారు. అనేక సంవత్సరాల నుండి అనేకమంది మారిన పాలకులకు అందరికీ స్మశాన వాటిక స్థలం కోసం ప్రజలందరూ అడిగారు కానీ ఇప్పటికి ఎవరు పరిష్కారం చేయలేదు అన్నారు.ఈ గ్రామంలో అనేక ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూమి ఉంది ప్రస్తుతం 149 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది ఈ ఖాళీ స్థలంలో రేజింత గ్రామ ప్రజలకు అందరికీ ఉపయోగపడే విధంగా స్మశాన వాటిక స్థలం కేటాయించాలని ప్రభుత్వా న్ని



డిమాండ్ చేశారు. మండల రెవెన్యూ అధికారులు తక్షణమే ఈ ప్రభుత్వ భూమిని సర్వే చేసి గ్రామ ప్రజలకు అందరికీ స్మశాన వాటిక స్థలం చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్యత్తులో ప్రజలంతా పెద్ద ఎత్తున స్మశాన వాటిక స్థలం సాధించే వరకు పోరాటాలకు సిద్ధం అవుతారని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో రేజింతల్ గ్రామ ప్రజలు వీరస్వామి గోపాల్ , భాస్కర్ వినయ్ దితరులు పాల్గొన్నారు

# వందేమాతరాన్ని అవమానించిన కాంగ్రెస్ నేతలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

## - ఖమ్మంలో అగ్రనేతల దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :**

జాతీయ గేయం 'వందేమాతరం' పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరించిన తీరుపై భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు వందేమాతరాన్ని అపహాస్యం చేశారని ఆరోపిస్తూ ఖమ్మం నగరంలో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నగరంలోని గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఈ నిరసనను ఉధృతంగా నిర్వహించారు. జాతీయ భావాలకు ప్రతీక అయిన గీతాన్ని కించపరిచేలా వ్యవహరించడంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వందేమాతరం కేవలం ఒక గీతం కాదని, అది ప్రతి భారతీయుడి గుండె చప్పుడని, స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిన తారకమంత్రమని బీజేపీ నేతలు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అటువంటి పవిత్రమైన గీతాన్ని కాంగ్రెస్ నాయకత్వం అవమానించడం యావత్ దేశ ప్రజలను అవమానించడమేనని వారు మండిపడ్డారు. నిరసనలో భాగంగా గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ అగ్రనేతల దిష్టిబొమ్మను దహనం చేసి తమ తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, ఎంతో భక్తిశ్రద్ధలతో వందేమాతరాన్ని ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వారు, జాతీయ గేయానికి కనీస గౌరవం ఇవ్వకపోవడం వారి సిద్ధాంతాల లేమికి, దేశభక్తి లోపానికి అద్దం పడుతోందని వారు తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను కాంగ్రెస్ పార్టీ మంటగలుపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వందేమాతరాన్ని అగౌరవపరచినందుకు గాను కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు తక్షణమే దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



జాతీయ ప్రయోజనాలు, దేశభక్తి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉండాల్సిన కాంగ్రెస్, ఇలా దేశభక్తిని దెబ్బతీసేలా వ్యవహరించడం శోచనీయమన్నారు. వారు బహిరంగ క్షమాపణలు చెప్పని పక్షంలో ఈ ఆందోళనలను జిల్లా వ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నకిరకంటి వీరభద్రం,పమ్మి అనిత, జిల్లా కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మందా సరస్వతి, అల్లిక అంజయ్య, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు శాసనాల సాయిరాం, కోటమర్తి సుదర్శన్ మారుతినేని వీరభద్ర ప్రసాద్, దొకుపర్తి రవీందర్, దీకొండ శ్యామ్, పిట్టల వెంకట నరసయ్య, మృత్యుంజయ రావు, దనాకుల వెంకటనారాయణ, అంకిత పాపరావు, పాలెపు రాము, జగిలి రమణ, పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జాతీయవాదులు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

# సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- **యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలని ఆలోచనను ఉపసంహరించుకోవాలి**
- **పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి**
- **శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్**

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :**

పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మధిర మండలం కాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ్యవస్థ అనే ఆయన పేర్కొన్నారు దీనిని శక్తి శాఖలో కలపటం వలన విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే పేద మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కూడిన డిప్లమా విద్య అందకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి గాని పేద విద్యార్థులను మరింత విద్యకు దూరం చేసే కుట్రలకు పూనుకుంటుందనీ ఆయన అన్నారు.పాలిటెక్నిక్ కళాశాలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను ఉప సవరించుకోవాలన్నారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించడంతో అందుకు మంత్రివర్గం ఉప సంఘం పచ్చ జెండా ఊపింది కొత్తగా కానీ ఆ తర్వాత కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని




ఏర్పాటు చేశారు. ఐటీ పరిశ్రమలు శాఖ పరిధిలో నడుస్తున్న ఈ యూనివర్సిటీని సాంకేతిక విద్యా శాఖ పరిధిలోకి తెస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ దిశగా ముందడుగు పడలేదు తాజాగా ఐటిఐలు ఏటీసీలు పాలిటెక్నిక్ కళాశాల ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చేర్చాలని సర్కార్ నిర్వహించింది దీంతో ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖతో ఆటలాడుతుందని ఇలాంటి నిర్ణయాలను వెనుక తీసుకోవాలని ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉందని, వేలాదిమంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అవుతే నేడు ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, లక్షలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదువుతున్నారని ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి అధ్యాపకులు భర్తీ, ల్యాబ్ల ఆధునికరణ వర్క్ షాపులు నిర్వహణ హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్ ఆలోచన చేయడం సరికాదని తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని లేని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ నాయకులు మణికంఠ, పవన్, రితిక్, అశోక్,సాయి, వెంకట్, హుస్సేన్, మౌనిక, శ్వేత, రమ్య, దివ్య, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై స్టే ఎత్తివేయాలి

- పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించాలి
- బోనకల్ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్బోనకల్ తహసీల్దార్‌కు వినతిపత్రం

**బోనకల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను వెంటనే ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బోనకల్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, అనంతరం బోనకల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరంతరంగా అమలై, పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కోర్టు స్టే కారణంగా ఇప్పటికే వివాహాలు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**తులం బంగారం హామీ ఏమైంది?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆడబిడ్డ వివాహానికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీ అమలు సంగతి పక్కన పెడితే గత ప్రభుత్వం అమలు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధి కూడా సకాలంలో అందడం లేదని విమర్శించారు. పేద కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.



**ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు చేపట్టాలి**

హైకోర్టు స్టే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదించి రివ్యూ పిటిషన్ లేదా తగిన న్యాయపరమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు నష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పథకాలపై నెలకొన్న న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాజకీయాలకు అతీతంగా పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించినవని, పేదింటి ఆడబిడ్డల జీవితాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల కన్వీనర్ వేమూరి ప్రసాదు మాజీ మండల కార్యదర్శి పారా ప్రసాదు కాకాని శ్రీనివాసరావు ఇటికల శ్రీనివాసరావు గద్దల వెంకటేశ్వర్లు వెంగళ కనకయ్య రాజారావు కేతినేని సత్యనారాయణ ఎంపీటీసీ ముఖపాటి అప్పారావు ఎనమద్ది శ్రీనివాసరావు ఎస్ కే మేర మరీద్ శేషు తెల్లూరి రమేష్ మల్లెల వేలాద్రి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బోనకల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## నిమ్స్ బాధితుడికి రూ. 4 లక్షల ఎల్‌ఓసీ

### - బాధితుడి కి వైరా ఎమ్మెల్యే ఆర్థిక ఊరట



**ఏన్కూర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్థోమత లేక ఆస్పత్రి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న ఒక నిరుపేద కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కొండంత అండగా నిలిచారు. ఏన్కూరు మండలం అరికాయలపాడు గ్రామానికి చెందిన చేతుల వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో ఆస్పత్రి ఖర్చులు భరించే స్థోమత లేకపోవడంతోస్పందించిన ఎమ్మెల్యే బాధితుడి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ. 4 లక్షల విలువైన ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని సోమవారం అరికాల పాడు గ్రామానికి చెందిన లేళ్ల సుజాతకు ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో స్పందించి రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందించేలా కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌తో పాటు మండల నాయకులకు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మొదటి ర్యాంకు సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి



**సంగారెడ్డి, ఆగస్టు 16, నేటి శుభోదయ :** పురపాలక సంఘం సదాశివపేట ఆధ్వర్యములో పట్టణ స్థాయి లో "వర్షపు నీటి సంరక్షణ" అంశం పై నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ ర్యాంక్ సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 10 వ తరగతి విద్యార్థిని M. నిత్య కు మొదటి బహుమతి ప్రధానం చేస్తున్న గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మునిపల్లి అంజమ్మ సత్య నారాయణ గారు వైస్ చైర్మన్ శ్రీమతి రేణుక చిరంజీవి గారు మున్సిపల్ కమిషనర్ శివాజీ గారు మరియు పురపాలక సంఘ సభ్యులుదినేష్ కులఫెక్షన్స్ విద్యార్థికి పట్టణస్థాయి ప్రథమ ర్యాంక్ రావడం పట్ల స్కూల్ చైర్మన్ ముద్ద నాగ నాథ్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ సెక్రటరీ పోల వెంకటేశం కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలను కొనసాగించాలి : నామ



**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో నాడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. హైకోర్టులో ఈ పథకాలపై విచారణ జరుగుతున్న సమయంలో ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, పథకాల ప్రయోజనాలు అర్హులైన కుటుంబాలకు అందేలా న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పేద కుటుంబాలు నష్టపోయే పరిస్థితి రావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటే, కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ హామీ అమలుపై స్పష్టత లేకుండా పోయిందని నామ విమర్శించారు. పేదల పెళ్లిళ్ల విషయంలో రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నామ డిమాండ్ చేశారు. ఈ పథకాల అమలుపై నెలకొన్న అనిశ్చితికి తెరదించి, పేద కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వే నెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దున ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని, 1950 మ్యాపు ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పూర్ లో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**మంథని రూరల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామంలోని ఐదో వార్డ్ మెంబర్ కొప్పుల రాఘవ పటేల్ 25 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు కావడంతో గ్రామంలో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడ రాజయ్య, ఉప సర్పంచ్ దాసరి రమాదేవి వార్డు సభ్యులు సుంకరి రవి, జంగం సుమన్, పద్మ, సరిత సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల భూమయ్య, చంద్రు రాజమల్లు, రాజయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి, ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ

**సంగారెడ్డి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు – జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. అనంతరం సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో తమ సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి



భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలల జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రాథోడ్ డిమాండ్ చేశారు. కుల్కచర్లలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం స్పందించి పరిష్కారం చూపాలని కోరారు. తమ వేతనాలు పెంచే వరకు విధులకు హాజరుకాకుండా ఈ నెల 17 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. సమ్మెకు సంబంధించిన నోటీసును డీటీడీవోకు అందజేసినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరి



ష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు పటిష్ఠ పారిశుధ్య ఏర్పాట్లు చేయాలి

**నాగోల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోలు చెరువు పరిసర ప్రాంతాల్లో నిర్వహించనున్న బోనాల మహోత్సవాలను దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం, వీధిదీపాలు, మౌలిక వసతులపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈరోజు జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగోలు చెరువు పరిసర ప్రాంతాల్లోని శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం మరియు శ్రీ మహంకాళి దేవాలయాల్లో 24-08-2026 నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని, 26-08-2026న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలు, 30-08-2026న బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ గారికి వివరించారు.ఈ మహోత్సవాలకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రముఖులు మరియు వేలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో నాగోలు చెరువు కట్ట పరిసరాలు, దేవాలయాలకు వెళ్లే ప్రధాన మార్గాలు మరియు భక్తుల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో పూర్తిస్థాయి పారిశుధ్య చర్యలు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని కోరారు.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, మురుగు మరియు పారిశుధ్య లోపాలు ఉన్నందున వీఐపీ, ప్రజాప్రతినిధుల పర్యటనలు మరియు వేలాది మంది భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు.ఉత్సవాలు పూర్తయ్యే వరకు ప్రత్యేక శానిటేషన్ టీమ్స్ ఏర్పాటు చేసి, నాగోలు చెరువు పరిసరాలు, పోచమ్మ మరియు మహంకాళి దేవాలయాల పరిసర ప్రాంతాలు, భక్తులు రాకపోకలు సాగించే మార్గాలను ప్రతిరోజూ శుభ్రపరిచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.అదే విధంగా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, పిచ్చి మొక్కలను



పూర్తిగా తొలగించడం, మురుగు సమస్యలను పరిష్కరించడం, అవసరమైన చోట వీధిదీపాలను మరమ్మతు చేసి రాత్రివేళల్లో తగినంత వెలుతురు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో గారిని ఘనంగా సన్మానించి, బోనాల మహోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ గారు సమస్యలపై సానుకూలంగా స్పందించి, బోనాల ఉత్సవాలు పూర్తయ్యే వరకు కాలనీ వాసులకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నాగోల్‌లో జరిగే బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో, పరిశుభ్రత మరియు భద్రతకు ఎలాంటి లోటు లేకుండా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం పట్ల నాగోల్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగోల్ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం అధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, మహంకాళి దేవాలయం అధ్యక్షులు బద్దం మహేందర్ గౌడ్, వస్పరి మల్లేష్, డప్పు రాజు, రావుల శ్రీనివాస్ గౌడ్, మైనం రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# హల్ద్వానీ ఘటనకు నిరసనగా వికారాబాద్‌లో కాంగ్రెస్ భారీ మార్చ్, సత్యాగ్రహం

**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** హల్ద్వానీ ఘటనను నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో భారీ మార్చ్, సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. NTR చౌరస్తా నుంచి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మార్చ్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని 'శుద్ధీకరణ' పేరుతో అవమానించడం తీవ్రంగా ఖండించాల్సిన చర్య అని అన్నారు. ఇటువంటి ఘటనలు భారత రాజ్యాంగం ప్రతిపాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవ గౌరవం వంటి విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సత్యాగ్రహంలో రాజ్యాంగ పరిరక్షణకు, సామాజిక వివక్ష నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ





నిరంతరం కట్టుబడి ఉంటుందని ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో AMC చైర్మన్లు, DCC, మండల, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, అనుబంధ సంఘాలు, విభాగాలు, సెల్స్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాలడి మలక్‌పేటలో వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ





**శామీర్‌పేట, ఆగస్టు 17, నేటి శుభోదయ :** లాల్గడి మలక్‌పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మాలతి మాధవ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నేమూరి స్వప్న రాంప్రసాద్ గౌడ్, బండారి మౌనిక బాబు, జశ్వంత్ రెడ్డి, ఎం. సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, నాయకులు బొమ్మక్ శ్రీనివాస్, చీరల శ్రీనివాస్, కోడూరి దినేష్, మేడ్చల్ మార్కెటింగ్ డైరెక్టర్ తుంకి భిక్షపతి, సర్పం అశోక్ రెడ్డి, రాఘవ రెడ్డి, అలా నర్సింహ రెడ్డి, అలా శ్రీనివాస్ రెడ్డి,గౌడ్స్ సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్‌తో పాటు నాయకులు రాజు గౌడ్, అర్జున్ గౌడ్, నగేష్ గౌడ్, యాదగిరి గౌడ్, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమోద్ చికిత్స కోసం

## మూడున్నర లక్షల ఎల్ఓసి అందజేత

**- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**మంథని / మహదేవపూర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన తాటిపెల్లి ప్రమోద్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ₹ 3 లక్షల 50 వేలు ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 3,50,000 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలి

**- జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్**



**వికారాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ఇమ్యునైజేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతో పాటు సంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ వైద్య సిబ్బందికి సూచించారు. కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపాడు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్య సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ తనిఖీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కిరణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఫొటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి అవార్డులు

**కూకట్‌పల్లి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫోటో కాంపిటీషన్–2026లో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ముగ్గురు ఫొటో జర్నలిస్టులు రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించారు.దక్కన్ క్రానికల్ ఫొటో జర్నలిస్ట్ దుర్గారావు, నమస్తే తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ శ్రవణ్ కుమార్, ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరరావులకు అవార్డులు లభించిన సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు వారిని అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల కష్టాలు, ప్రజల సమస్యలు, సామాన్యుల జీవన చిత్రాలను




తమ కెమెరాల్లో బంధించి సమాజం దృష్టికి తీసుకువచ్చినందుకు ఈ గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం ఫొటో జర్నలిస్టులకు ఎంతో సంతృప్తినిచ్చే విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీనియర్ జర్నలిస్ట్ రామారావు, సూర్య దినపత్రిక ఫొటో జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోలర్ & ఇన్‌లైన్ హాకీ 2వ ఇండిపెండెన్స్ కప్-2026 ఘనంగా ముగింపు

**స్కేటర్ల అఫిలియేషన్ సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటా:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**





**వనస్థలిపురం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం ఏ టైప్ క్వార్టర్స్ దగ్గర వనస్థలి స్కేటింగ్ రింక్ (చెఫ్ క్వెస్ట్) వేదికగా నిర్వహించిన రోలర్ & ఇన్‌లైన్ హాకీ 2వ ఇండిపెండెన్స్ కప్–2026 క్రీడా స్ఫూర్తితో అత్యంత వైభవంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా,తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాజగోపాల్,సంయుక్త కార్యదర్శి శ్రీ జి.అజయ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్కేటర్ల క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తిని అభినందించారు.అలాగే స్కేటర్లు,తల్లిదండ్రుల చిరకాల కోరిక అయిన టి.ఆర్.ఎస్.ఎ అఫిలియేషన్ సమస్య పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ శ్రీ సోనీ బాల దేవి గారిని కలిసి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సాంకేతిక కమిటీ ఛైర్మన్ శ్రీ సత్య,ఉపాధ్యక్షులు శ్రీ అబ్దుల్ ఖురేషి, వట్టి శ్రీను, శ్రీ ముస్తఫా, శ్రీ అహ్మద్, శ్రీ అఫీజ్, శ్రీ సిద్దిక్, శ్రీ కోమల్, శ్రీ ఆకాష్ సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సాయి (రాజు), శ్రీ వంశీ గార్ల కృషిని కొనియాడారు.ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన స్కేటర్లు, తల్లిదండ్రులు, కోచ్‌లు, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు ఛైర్మన్,నిర్వహణ కమిటీ తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నిరసన

**కూకట్‌పల్లి, ఆగస్టు 17, నేటి శుభోదయ :** వివేకానంద నగర్ డివిజన్, రిక్షాపుల్లర్స్ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు, స్థానిక మహిళా నాయకురాల బృందం భారీ నిరసన చేపట్టింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్‌గా వ్యవహరిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి ఆధ్వర్యంలో స్థానిక మహిళా నాయకురాళ్లతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాధవరం రోజాదేవి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. వివాహ సమయాల్లో పేద కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఈ పథకాలను రాజకీయ కక్షతో నిలిపివేయడం సరికాదని పేర్కొన్నారు.పేదలకు అందాల్సిన ఆర్థిక సాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరఫున అందించే కెసిఆర్ కిట్టు, అలాగే ఆడపిల్ల పుడితే 14,000 రూపాయలు, మగ పిల్లవాడు పుడితే 13,000 రూపాయలు వెంటనే అందించాలని కోరారు. అదేవిధంగా బతుకమ్మ చీరలు గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని విమర్శిస్తూ, ఈసారైనా ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒంటరి మహిళా పెన్షన్లు, ఆసరా పింఛన్లు కొత్తగా మంజూరు చేయకపోగా అమలులో ఉన్న పింఛన్లను చాలామందికి నిలిపివేశారని, అర్హులైన వారందరికీ వెంటనే పింఛన్లను పునరుద్ధరించాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. పెళ్లి చేసుకునే



పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన సమయంలో పథకాలను నిలిపివేయడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.అదే సమయంలో కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న చెక్కులు, ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తుందని, అవసరమైతే మహిళలందరితో కలిసి ఎమ్మెల్యేలను, సీఎంఓను మరియు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, జగదీష్ గౌడ్, ఆంజనేయులు, ప్రవీణ్, యశ్వంత్, రాధిక, లక్ష్మీకాంతమ్మ, శైలజ, సింధు, కరుణ, శ్రావణి, అనిత, శిరీష, జ్యోతి, ఉమా, వెంకన్న, రామచందర్, మోహన్ చారి, నరేష్, రవి, జై, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న మహంకాళి అమ్మవారి 13వ వార్షికోత్సవ వేడుకలు



**కొత్తపేట, ఆగస్టు 17, నేటి శుభోదయ :** కొత్తపేట డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయంలో జరుగుతున్న13వ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా, దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు తీసుకున్న కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్,ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# గొల్లగూడెం డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం



**మంథని, ఆగస్టు 17, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ బోయినిపేట పరిధిలోని గొల్లగూడెం ప్రాంత ప్రజలు డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పాలకవర్గం దృష్టికి రావడంతో, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయించి గొల్లగూడెం ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ ఛైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సహేందర్ రెడ్డి, వంశీధర్, నాయకులు క్రాంతి కుమార్, రాజు, రాంచందర్, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

# బోడంపహాడ్‌లో పునఃప్రారంభమైన డంపింగ్ యార్డ్ పనులు

**-సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య నేతృత్వంలో పనులకు శ్రీకారం**



**షాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో గతంలో నిలిచిపోయిన డంపింగ్ యార్డ్ పనులను గ్రామ సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య, ఉప సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ నేతృత్వంలో వార్డు సభ్యుల సమన్వయంతో సోమవారం పునఃప్రారంభించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డంపింగ్ యార్డ్ పనులకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.ఇళ్లలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా కేటాయించిన డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్, ఆనంద్, చంద్రకళ, నర్సింలుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్ పనుల పునఃప్రారంభంలో భాగస్వాములయ్యారు.

మంగళవారం | హైదరాబాద్
18 - 08 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



# దేవాలయాల వద్ద పారిశుధ్య పనులు



**మంథని, ఆగస్టు 17, నేటి శుభోదయ :** పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బోయిని పేటలోని బాలవీర హనుమాన్ , కలింగా రమ్మ, నాగులమ్మ దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.భక్తులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయాల ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను తొలగించి ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.పవిత్ర శ్రావణ మాసంలో దేవాలయాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, యేల్లంకి వంశీధర్ , నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 136 ఫిర్యాదులు

**- జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ,ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ–60, ఇతర శాఖలు –76, మొత్తం దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**- పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** మోడీ ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గరలో ఉన్నాయని, సెప్టెంబర్ ఒకటో తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, రైతులు, యువత, విద్యార్థులు, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగించాలని గండిపేట్ మండల్ నార్సింగి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి సిపిఐ ప్రజా చైతన్య యాత్రను ఉద్దేశించి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రసంగించారు. అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర గండిపేట్ మండల్ నార్సింగి సర్కిల్లో సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కలిగిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని, వ్యవసాయ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని అన్నారు. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. చదువుకున్న లక్షలాదిమంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో నాగుల పంచమి ప్రత్యేక పూజలు

**- అంతటి రాజు గౌడ్ ,వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నాగుల పంచమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వా మి దేవాలయంలో శివలింగానికి కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన,అంతటిరాజు గౌడ్ శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ ,పల్లె శ్రీ నివాస్ గౌడ్ ఈ సందర్భంగా శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి మాట్లాడుతూ,ప్రతి సోమవారం గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేసేవాళ్ళం కొన్ని అనివార్య కారణలవల్ల మూడు సోమవారాలు చేయలేక పోయాం వచ్చేసోమవారం నుండి యధావిధిగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం అని అన్నారు వచ్చే సోమవారం అన్నదాన ప్రభువు అంతటి రాజుగౌడ్ ,సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుంది అనిఅన్నారు.

# మన్సూరాబాద్‌లో ‘శ్రీ రేణుక ఎల్లమ్మ పూజ స్టోర్’ ఘనంగా ప్రారంభం



**మన్సూరాబాద్, ఆగస్టు 17, నేటి శుభోదయ :**
మన్సూరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘శ్రీ రేణుక ఎల్లమ్మ పూజ స్టోర్’ సోమవారం ఘనంగా ప్రారంభమైంది.నిర్వాహకులు జొన్నలగడ్డ రామాంజనేయులు తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని జొన్నలగడ్డ రామాంజనేయులు మాట్లాడుతూ.. భక్తులకు కావాల్సిన అన్ని రకాల పూజా సామాగ్రి స్టోర్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్టోర్‌లో రోజూ చేసుకునే పూజలతో పాటు వ్రతాలు, నోములు, హోమాలు, పెళ్లిళ్లు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలకు అవసరమైన పూజా సామాగ్రి అంతా దొరుకుతుంది. ముఖ్యంగా రకరకాల సైజుల్లో అమ్మవారి విగ్రహాలు, కొత్త డిజైన్లలో ఉండే దేవుళ్ల విగ్రహాలు ప్రత్యేకంగా తెప్పించాం. ఇత్తడి, రాగి, పూజా సామాన్లు, దీపాలు, పంచపాత్రలు, పసుపు, కుంకుమ, గంధం, కర్పూరం, అగర్‌బత్తులు, సాంబ్రాణి, పూజలకు వాడే పట్టు వస్త్రాలు, పీటలు, రుద్రాక్ష మాలలు, ఫోటోలు అన్నీ మంచి క్వాలిటీతో, రీజనబుల్ రేట్లకే ఇస్తున్నాం. ఏదైనా పూజ ఉంటే దానికి కావాల్సిన లిస్ట్ మొత్తం కిట్ లాగా కూడా ప్యాక్ చేసి ఇస్తాం" అని ఆయన తెలిపారు. ఇప్పటికే తమకు బోడుప్పల్, నాగోల్, కుంట్లూరు, హయత్‌నగర్‌లలో బ్రాంచీలు ఉన్నాయని, అక్కడ కస్టమర్ల నుంచి మంచి సపోర్ట్, నమ్మకం లభించడంతోనే ఇప్పుడు మన్సూరాబాద్‌లో కొత్త బ్రాంచ్ ఓపెన్ చేశామని రామాంజనేయులు చెప్పారు. స్థానిక ప్రజలు తమ షాపుకు వచ్చి సేవలని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఓపెనింగ్ ప్రోగ్రామ్‌కు గణేశుల సుబ్బారావు, గణేశుల శివ ముఖ్య అతిథులుగా వచ్చి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, ఫ్రెండ్స్, చుట్టుపక్కల కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి ఆధ్యాత్మిక విద్య క్షేత్రంలో మద్యం బెల్ట్ షాపుల కలకలం

- **మండల కేంద్రంలోని కీలక ప్రాంతాల్లోనే బెల్ట్ షాపులు ఉన్నాయంటున్న గ్రామస్తులు**
- **అధికారుల తీరుపై ఆగ్రహం**



**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం ఆధ్యాత్మికతకు, విద్యా సంస్థలకు నిలయంగా ఉండాల్సిన ప్రాంతంలో మద్యం బెల్ట్ షాపుల వ్యవహారం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం), పోలీస్ స్టేషన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పరిసరాల్లోనే మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలైన దేవాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే మార్గాల్లో, ప్రధాన రహదారికి ఇరువైపులా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు, మహిళలు, భక్తులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### యువతపై తీవ్ర ప్రభావం

బెల్ట్ షాపుల కారణంగా మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువత మద్యానికి బానిసవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం మత్తులో జరిగే గొడవలు, అసాంఘిక కార్యకలాపాల వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు బాలికలు భద్రతపై ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఇటువంటి వాతావరణం కొనసాగితే మండల అభివృద్ధి కుంటుపడుతుందని.. మహిళల భద్రతకు ముప్పు వాటిల్ల ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు

### అధికారుల తీరుపై ప్రశ్నలు

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాలకు సమీపంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

“మద్యం మత్తులో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే భావన ప్రజల్లో ఏర్పడింది” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్

మండల కేంద్రానికి రావాలంటేనే ప్రజలు, భక్తులు భయపడే పరిస్థితి ఏర్పడకూడదని గ్రామస్తులు అంటున్నారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

మండలం లోని పర్మిట్ షాపుల యాజమాన్యాలు సిండికేట్ అయి ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రభుత్వా నిబంధనలను తుంగలో తొక్కుతూ సామాన్యులపై భారం మోపుతున్నారని ఏజెన్సీ ప్రాంతం కావడంతో కల్తి ఈమధ్యం కూడా బెల్ట్ షాపుల ద్వారా విక్రయించబడుతుందని అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి కేంద్రంలోని మద్యం బెల్ట్ షాపులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాటిని తక్షణమే తొలగించాలని అన్నపురెడ్డిపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకే వినియోగించాలి

### : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు



**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** యాంటీబయాటిక్స్‌ను అవసరం ఉన్నప్పుడు మాత్రమే, వైద్యుల సూచన మేరకు సరైన మోతాదులో, నిర్ణయించిన కాలవ్యవధి వరకు వినియోగించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రజలకు సూచించారు.సాధారణ జలుబు, ఫ్లూ వంటి వైరస్‌ల వల్ల కలిగే అనేక ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయవని తెలిపారు. వైరల్ ఇన్ఫెక్షన్లకు స్వయంగా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల ప్రయోజనం లేకపోవడంతో పాటు, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ పెరిగినప్పుడు సాధారణంగా చికిత్సతో నయం అయ్యే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు కూడా చికిత్సకు స్పందించకపోవచ్చని తెలిపారు. దీనివల్ల వ్యాధి ఎక్కువకాలం కొనసాగడం, ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, చికిత్స ఖర్చులు పెరగడం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు,ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలను చేశారు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్‌ను కొనుగోలు చేసి వాడకూడదు, ఇతరులకు సూచించిన యాంటీబయాటిక్స్‌ను తాము ఉపయోగించకూడదు అని– వైద్యుడు సూచించిన మోతాదు మరియు సమయపట్టికను కచ్చితంగా పాటించాలి అని,వైద్యుడు సూచించిన కోర్సును మధ్యలో స్వయంగా నిలిపివేయకూడదు,మిగిలిపోయిన యాంటీబయాటిక్స్‌ను భవిష్యత్తులో స్వయంగా ఉ ప యోగించ కూడ దుఅ ని, జ లుబు, దగ్గు, గొంతునొప్పి వంటి ప్రతి అనారోగ్యానికి యాంటీబయాటిక్స్ అవసరం ఉండదని గుర్తించాలి అని,యాంటీబయాటిక్స్ వినియోగంపై సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి అని,వైద్యులు కూడా సరైన నిర్ధారణ ఆధారంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే యాంటీబయాటిక్స్‌ను సూచించాలని, ప్రజలకు వాటి బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి సూచించారు,యాంటీబయాటిక్స్ దుర్వినియోగాన్ని అరికడదాం, యాంటీబయాటిక్ రెసిస్టెన్స్‌ను తగ్గిద్దాం – భవిష్యత్ తరాలకు సమర్థవంతమైన చికిత్సను కాపాడుదాం" అని ఆయన పేర్కొన్నారు.

## ఆగస్టు 18న ఛలో హైదరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### - విగ్రహావిష్కరణ మహోత్సవం గౌడ బంధువులు జయప్రదం చేయండి

**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ కుల బంధువులు పెద్ద సంఖ్యలో కదలి జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘాల నాయకులు గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర బాధ్యులు అమరగాని వెంకన్న గౌడ్, సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు గౌడ్ మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ సమాజంతో పాటు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గౌడ సంఘాల ప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 18న హైదరాబాద్లో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి



పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గౌడ సంఘాలన్నీ సమన్వయంతో పనిచేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఊడుగు శ్రీనివాస్ రావు గౌడ్, బోడపట్ల వెంకన్న గౌడ్, చిత్తలూరి రవి గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, మారకం లింగయ్య గౌడ్, బొల్లికొండ దర్గయ్య గౌడ్, దూసరి శ్రీరాములు గౌడ్, పోకపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, బొల్లికొండ శరత్ గౌడ్, బొలగాని శ్రీనివాస్ గౌడ్,బోడపట్ల సుదర్శన్ గౌడ్, బంధం నాగేశ్వరరావు గౌడ్, వట్టికూటి ఉమాదేవి గౌడ్, తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, గండు యాదగిరి గౌడ్, గూడిద శ్రీనివాస్ గౌడ్, టేకుమట్ల హుస్సేన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలా విగ్రహాల శోభాయాత్రకు ఘన స్వాగతం





**ఏన్కూర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రం నుంచి నాచారం వరకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళల కోలాటాలు, మంగళ వాయిద్యాలతో ఏకశిలా విగ్రహాలకు ఘన స్వాగతం పలికారు. తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం నుంచి ఏకశిల రూపంలో తయారు చేసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవార్ల విగ్రహాలు సోమవారం ఏన్కూరు మండల కేంద్రానికి చేరుకున్నాయి. సాయిబాబా దేవాలయం వద్ద భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోలాటాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజై నినాదాల నడుమ స్వామివారి విగ్రహాలను నాచారం ఆలయానికి ర్యాలీగా తీసుకెళ్లారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ర్యాలీలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.కోలాటాలు మంగళ వాయిద్యాలతో ఏకశిలా విగ్రహాలకు ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....రూ.43 కోట్లతో నాచారం ఆలయానికి నాలుగు లైన్ల రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర స్వామి నాచారం గుట్టపై వెలవటం అదృష్టమని స్వామివారి కృప మనందరిపై ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు.నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు అన్ని గ్రామాల నుంచి సులభంగా చేరుకునేలా నాలుగు వైపులా నాలుగు లైన్ల రహదారుల నిర్మాణంతో రూ.43 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. స్వామివారి సన్నిధి నుంచి సుప్రభాతం ఏన్కూరు మండల కేంద్రం వరకు వినపడేలా ఏర్పాటు చేస్తున్నట్లు ,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.దీంతో పలు గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని ఆయన తెలిపారు. మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలను ఒప్పించి, మెప్పించి ఈ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో నాచారం ఆలయ అభివృద్ధికి చర్యలు చేపడుతోందని అన్నారు. రహదారుల అభివృద్ధితో నాచారం ఆలయానికి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుందని పేర్కొన్నారు.స్వామివారి విగ్రహాల రాకతో నాచారం ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. గోవింద నామస్మరణతో ఏన్కూరు మండల కేంద్రం నుంచి నాచారం వరకు మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ఎస్సై సంధ్య, కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్,మేడ ధర్మారావు, తోట రాధాకృష్ణ, మొగిలి నాగరాజు, చందమామ నరసింహారావు,

## రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ పశు వైద్య సంచార వాహనం తనిఖీ



**రాజేంద్రనగర్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ కి గల పశు వైద్య సంచార వాహనాన్ని కార్యక్రమ నిర్వాహకుడు జాన్ షాహిద్, జిల్లా నిర్వాహకుడు పాక శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో గల మందులను, పత్రాలను పరిశీలించి, డివిజన్ లో ఎక్కడ సమాచారం వచ్చినా తొందరగా వెళ్ళి సేవలు అందించాలని సూచించారు. జిల్లా రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే 1962 వాహన సిబ్బందిగా ఉన్న పశు వైద్యురాలు డాక్టర్ అర్చన, సహాయకుడు మల్లేష్ లకు తగిన సూచనలు ఇచ్చారు.

## తలకొండపల్లి ప్రజావాణికి కరవైన స్పందన..

### - వచ్చినవి రెండే అర్జీలు!




**తలకొండపల్లి, ఆగస్టు 17 నేటి శుభోదయ :** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి జనం నుంచి స్పందన కరువైంది. మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ, కేవలం ఇద్దరు బాధితులు మాత్రమే వినతులు సమర్పించడం గమనార్హం.మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం సాగింది. ఇందులో తలకొండపల్లి గ్రామానికి చెందిన ఒకరు విద్యుత్ సమస్యపై, చంద్రదాన గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి పల్లె దవాఖాన భవనం శిథిలావస్థకు చేరిందంటూ అర్జీలు అందజేశారు. వచ్చిన రెండు ఫిర్యాదులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి బాధితులకు రశీదులు ఇచ్చామని ఎంపీడీఓ సీతారావమ్మ తెలిపారు.వీటిని గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.అధికారుల డుమ్మా.. ఎంపీడీఓ సీరియస్ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు భారీగా గైర్హాజరవడంపై ఎంపీడీఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 32 శాఖల అధికారులు ఉండగా..కేవలం ఒకే ఒక్క ఫారెస్ట్ అధికారి మాత్రమే హాజరయ్యారని ఆమె వెల్లడించారు. విధులకు డుమ్మా కొట్టిన అధికారులపై ఉన్నతాధికారులకు నివేదించి తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ కుమార్, వివిధ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ ఆహ్వాన పత్రిక

### - బ్లడ్ డోనేషన్ క్యాంప్‌నకు ఎంపీ రఘునందన్ రావు హాజరు



**గజ్వేల్, ఆగస్టు 17, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలో ఈ నెల ఆగస్టు 19వ తేదీ బుధవారం రోజున వరల్డ్ ఫొటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు గజ్వేల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబొత్తుల నాగరాజు తెలిపారు. ప్రముఖ ఫొటోగ్రఫీ ఆవిష్కర్త లూయిస్–జాక్వెస్–మాండే డాగురే జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గజ్వేల్ ఏసీపీ నర్సింలు, రూరల్ సీఐ రవి కుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణలకు ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతగా ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజానికి మనవంతు కర్తవ్యంగా, ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడేందుకు ఆ రోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. "రక్తదానం చేసి ప్రాణ దాతలవుదాం" అనే నినాదంతో ఫొటోగ్రాఫర్లు, యువత ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి అల్వాల యాదగిరితో పాటు సీనియర్ ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620